# ఆంజనేయ దండకమ్

శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం ప్రభాదివ్యకాయం ప్రకీర్తిప్రదాయం భజే
వాయుపుత్రం భజే వాలగాత్రం భజే హం  పవిత్రం భజే సూర్యమిత్రం భజే
రుద్రరూపం భజే బ్రహ్మతేజం బటంచున్ ప్రభాతంబు సాయంత్రమున్
నీనామసంకీర్తనల్ జేసి నీ రూపు వర్ణించి నీమీద నే దండకం బొక్కటిన్
జేయ నూహించి నీ మూర్తినిన్ గాంచి నీసుందరంబెంచి
నీదాసదాసుండవై రామభక్తుండనై నిన్ను నేగొల్చెదన్

నన్ కటాక్షంబునన్ జూచితే వేడుకల్ చేసితే నా మొరాలించితే నన్ను
రక్షించితే అంజనాదేవిగర్భాన్వయా దేవ! నిన్నెంచ నేనెంతవాడన్
దయాశాలివై జూచితే దాతవైబ్రోచితే, దగ్గరన్ నిల్చితే తొల్లి సుగ్రీవుకున్ 1
మంత్రివై స్వామికార్యార్థమై యేగి శ్రీరామ సౌమిత్రులం జూచి
వారిన్విచారించి సర్వేశు బూజించి యబ్భానుజుం బంటు గావించి
యవ్వాలినిన్ జంపించి కాకుత్థ్సతిలకున్ దయాదృష్టి వీక్షించి
కిష్కింధకేతెంచి శ్రీరామ కార్యార్థమై లంక కేతెంచియున్ లంకిణిన్
జంపియున్ భూమిజం జూచి యానందముప్పొంగి యాయుంగరంబిచ్చి
లంకయున్ గాల్చియున్ యారత్నమున్ దెచ్చి శ్రీరాముకున్నిచ్చి
సంతోషనున్జేసి సుగ్రీవునున్ యంగదున్ జాంబవంతాది నీలాదులన్
గూడి యాసేతువున్ దాటి వానరుల్ మూకలై దైత్యులన్ ద్రుంచగా
రావణుండంత కాలాగ్ని రూపోగ్రుడై వచ్చి బ్రహ్మాండమైనట్టి యా శక్తినిన్

వేసి యాలక్ష్మణున్ మూర్ఛనొందింపగా

అప్పుడేపోయి సంజీవినిన్దెచ్చి సౌమిత్రికిన్నిచ్చి ప్రాణంబు రక్షించగా కుంభకర్ణాది వీరాళితో పోరిడి చెండాడి శ్రీరామబాణాగ్ని వారందరిన్ రావణున్ జంపగా అంత లోకంబు లానందమై యుండ నవ్వేళనన్ నవ్విభీషణున్ వేడుకన్ దోడుకన్ వచ్చి పట్టాభిషేకంబు చేయించి సీతామహాదేవినిన్ దెచ్చి శ్రీరాముకున్నిచ్చి అయోధ్యకున్ వచ్చి పట్టాభిషేకంబు సంరంభమైయున్న నీకన్న నాకెవ్వరున్ గూర్మి లేరంచు మన్నించినన్ శ్రీరామభక్తి ప్రశస్తంబుగా నిన్ను సేవించి నీనామ సంకీర్తనల్ చేసితే



పాపముల్బాయునే భయములున్ దీరునే భాగ్యముల్ గల్గునే సకలసామ్రాజ్యముల్ సకలసంపత్తులున్ కల్గునే, వానరాకార! యోభక్త మందార! యోపుణ్యసంచార! యోధీర! యోవీర! నీవే సమస్తంబు నీవే ఫలంబుగా వెలసి యాతారకబ్రహ్మ మంత్రంబు పఠించుచున్ స్థిరముగా వజ్రదేహంబునున్ దాల్చి శ్రీరామ శ్రీరామ యంచున్ మనఃపూతమై ఎప్పుడున్ తప్పకన్ తలచు నా జిహ్వయందుండి నీ దీర్ఘదేహమ్ము త్రైలోక్య సంచారివై రామ నామాంకితధ్యానివై బ్రహ్మతేజంబునన్ రౌద్రణీజ్వాల కల్లోల హావీర హనుమంత ఓంకారహ్రీంకార శబ్దంబులన్ భూత ప్రేతంబులన్ బెన్ పిశాచంబులన్ శాకినీ ఢాకినీ ఇత్యాదులన్ గాలిదయ్యంబులన్ నీదు వాలంబునన్ జుట్టి నేలంబడంగొట్టి నీముష్టి

ఘాతంబులన్ బాహుదండంబులన్ రోమఖండంబులన్ ద్రుంచి కాలాగ్ని రుద్రుండవై బ్రహ్మ ప్రభా భాసితంబైన నీదివ్య తేజంబునున్ జూచి రారోరి నాముద్దు నరసింహ యన్చున్ దయాదృష్టి వీక్షించి నన్నేలు నాస్వామి! ఓ యాంజనేయా నమస్తే! సదా బ్రహ్మచారీ నమస్తే! ప్రతాపూర్ణకరీ నమస్తే! నమో వాయుపుత్రా నమస్తే! నమస్తే! నమస్తే నమః